# వాగ్గేయ కారకునితో ఇంటర్వ్యూ

"నమస్కారం నాదబ్రహ్మకి"

చిరంజీవ ! సుఖీ భవ !

మీరు నా కోరిక మన్నించి ఇంటర్వ్యూకి ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు స్వామీ. దూర దర్శిని మీద యెక్కువ సమయం వ్యయం చేయరు, కనక మీ విలువైన కాలాన్ని చాలాసేపు వాడుకోను స్వామీ!

వాడుకున్నా మంచిదే బిడ్డా! ప్రపంచంలో నిరుపయోగమైనది లేదు. నీవు ఇంటర్వ్యూ అడగడం గూడా లాభదాయకమే.

మీరు రామున్నే ఆరాధ్యదైవంగా ఎందుకెన్నుకున్నారు ఇంకా చాలామంది దేవళ్లున్నారుగా?

ఉన్నారు. కాని అందరూ కలిపి ఒక్కరే. రామ శబ్దం పలకటం సులభం, ఆపేరు యేర్పడటమే అర్థవంతంగ యేర్పడింది. బ్రహ్మ, నారాయణ శబ్దంలోంచి, రా నమశ్శివాయ లోంచి మతీసుకుని రామ శబ్దం సృష్టించారుట. రామ అనేది పరబ్రహ్మస్వరూపం. రాముడు చరిత్రలోని వ్యక్తికాదు. మన కవులు దశావతార వర్ణన అల్లినప్పుడు బాగాఆలోచించే అల్లారు. రామునిది పరిపూర్ణమైన అవతారం తరువోతది కృష్ణావతారం. భగవంతునికి సంబంధించినది, వీరిద్దరూ వొకటే నన్నట్టు అర్థం వచ్చేట్టు ఒక శతకాకారుడు అల్లాడు. ఆయనికి రామశబ్దం బాగా అర్థమైందన్నమాట.

యేమిటా అల్లిక?

ఇంద్రసుతుని ఒక జన్మలో శిక్షించావు, అంటే వాలిని రాముడు శిక్షించాడు. ఇంద్రసుతుగాచు కొరకై చక్రము చేబట్టినావు. అంటే రాముడే కృష్ణుడై ఇంద్రసుతుడైన అర్జునుని, భీష్ముడు విసిరే శరపరంపరనుండి కాపాడుటకై చక్రంబట్టాడు. పరమాత్మకి ధర్మరక్షణ తప్పితే పక్షపాతం లేదని, రామాయణంలో యెన్ని శ్లోకాలున్నాయో, అన్ని కీర్తనలూ అల్లాలని పట్టుదలగ అన్నీ అల్లారని చెప్పుతుంటారు. అది సాధ్యమా?

సాధ్యమే చాప చిరిగినా చదరంతకాదూ? అని సామెత చాలా పోయినా కొన్నయినా నిలబడతాయని అల్లారు. వ్యాస మహర్షి, భారతం, భాగవతం, దేవీ భాగవతంగాక, వేద విభజన చేసిన శక్తితో అపారంగా అష్టకాలు, నుతులు, స్తుతులు అల్లారుగాదా? ఆదిశంకరులు వాక్యలు వ్రాయటమేగాక చాలా కవనం అల్లారు. గొప్పకవి, ఆ భగవత్పాదులల్లినవి పామరులలోకి గూడా చొచ్చుకు పోయాయికాదా? శలభశైలిలో ప్రపంచం తిరుతెన్నులు చెపుతూ అల్లారు. నారికేళపాకం, కదలీపాకం ద్రాక్షపాకంలో కవనం అల్లారు. సౌందర్యలహరి, శివానందలహరి, శ్రీరామ భుజంగ ప్రయాత స్తోత్రం గురువు చెబితేగాని సరిగా అర్థంకానంత పటుత్వముగ అల్లారు. భజగోవిందం చాల ఆనందమివ్వటమేగాక ఆపేరు గూడా పెట్టుకున్నవారున్నారు. అన్నీ ఒక్కరే అల్లడం సాధ్యమేనని తేలింది.

రాముడు పరబ్రహ్మమని మీకే అర్థమైందా? ఎవరైనా విడమర్చారా? మీకే అర్థమైతే ఎలా అర్థమైంది?

సుందరకాండలో త్రిజటా స్వప్నమని ఒక సర్గ ఉన్నది. అది చదవగనే అందరికీ రాముడు పరబ్రహ్మమని తెలుస్తుంది.

మీరు చాల రీసెర్చ్ చేశారనీ, శ్రమించారనీ, చాలా ఒడి దుడుకులకూ, అడ్డంకులకూ తట్టుకున్నారనీ, నేటి వాగ్గేయకారులు చెప్పుకున్నారు. అప్పుడు భక్తికలిగిందా? వాటివల్ల కలిగిందా? అసలు భక్తిలో కెందుకెళ్లారు. రీసెర్చ్ చేస్తున్నాంగా? భక్తుడు అనే పేరులో పండితుడనే పేరు మునిగిపోలేదా? పండితుడనే పేరే గొప్పదిగాదా?

యేది మునిగిపోయినా, నేను అల్లినకీర్తనలు పైకి లేచాయిగాదా? మనసుకు రాపిడి గలిగి, జ్ఞానం కలగాలని ఒడిదుడుకులు వస్తాయి. వాటినివాడుకోవాలి అప్పుడే పరిపూర్ణత వస్తుంది నన్ను 'వాడొట్టి రామభక్తుడు, వాడికి పాండిత్యం లేదు, పెద్ద కవికాదు' అని తీసిపారేశారు. కాదు కాదు పాండితీ వున్నది దయచేసి మా యింటికి రండి వినివిస్తాను" అని తీసికెళ్లి, భోజనం పెట్టి, తోడిరాగం ఆపకుండా, శాస్త్రీయంగా సాగదీస్తూ ఏక బిగిన యెనిమిది గంటలు పాడి వినిపించాను. తల్లీ! అసలు అంతసేపు పాడగలనని గూడా అనుకోలేదు. పండితులు సంతోషించారు. అలాగే "వీడెప్పుడూ రామునిమీదే అల్లుతాడు. ఊర్లో అమ్మవారున్నదనిగూడా లేదు అన్నారు. అది ఛాలెంజ్‌గ తీసుకొని శంభో మహాదేవ, సీతమ్మ మాయమ్మ, తులసీ జగజ్జనని, ధర్మ సంవర్ధనీ మాయమ్మ, గణపతిని సేవింపరారే, వాగేశ్వరీ వాణి సరస్వతీ అమ్మరావమ్మ తులశమ్మ అల్లాను లాభించింది.

మీరు కాళ్లకాడికొచ్చిన బేరం తన్నేశారనీ, సిరిరామోకాల్దారనీ, సినిమాల్లో చూపారు. నిజంగా ధనాశలేదా? పదవీ వ్యామోహం లేదా ? లేక జయించారా ?

సిరిరాగానే, దాన్ని కాపాడటం తోనే సరిపోతుందికాలం ధనం పోగుబడగానే అజ్ఞానం పెరుగుతుంది. రాజాశ్రయం పొందగానే, వాడి మెప్పుకోసం అల్లటమే జరుగుతుంది. ఇంకా వేరే విద్వాంసులతో పోటీ వుంటుంది. దాన్ని గెలవాలి. మీ కాలంలోనే ఒక జంత్రి వాయిద్య విద్వాంసు డన్నాడు. చాలా బాగున్నది అనే పొగడ్తను, లెక్కచేశావో, నీకు తిరోగమనమే అట్లాగాక విననట్లుండిపోతే, యింకా వున్నత పధానికిపోయి యింకా సాధనచేసి, యింకా సమర్థుడి వపుతావు జ్ఞానం హెచ్చుతుంది. అది నిజం.

మీకే ఆసక్తి వుండి నేర్చారా ? మీ తండ్రి ప్రోత్సాహం మీదనా ? గురువు ప్రోత్సాహం మీదనా ? చాలా నేర్చారు. చాలా అల్లారు.

తండ్రి ఆకాశమంత పొడవు. తల్లి భూమి అంతబరువు, అని శాస్త్రం. తల్లి వేపుగానీ, తండ్రివేపుగానీ, సంగీత విద్వాంసు లుంటే, ఆ శక్తి ప్రయాణిస్తువచ్చి వికసిస్తుంది. దానికి తల్లీ తండ్రీ గురువూ దోహదమూ, ప్రోత్సాహమూ యిస్తే పరిపూర్ణత వస్తుంది. అందుకే చదువూ, సంగీతం, విజ్ఞానం, సత్ప్రవర్తనా అనేవి కాపాడు కోటం, నేర్వటం, నీ కోసం గాదు. ముందు తరాలవారి కోసం, అని సూక్తి.

కృతికీ కీర్తనకూ తేడా యేమిటి ? మరోటీ దుష్టులతో గూడీ అని అల్లారుమీరు. మీరు సజ్జనులతోనే సహవాసం చేశారు గదండీ?

రాగలక్షణం చెప్పేది కృతి. ఇతరవిషయాలూ, వ్యాకరణం, శాస్త్రం చూపించేది కీర్తన. ప్రపంచం తీరుతెన్నులు గూడా చెపుతుంది కీర్తన. హాస్యం యిమిడ్చి అల్లచ్చు. అందంతో మైత్రినెరపి, చల్లలో వెన్నలాగా వుండాలి. అప్పుడే చాలావిషలాలు అల్లగలం. భర్తృహరి అలా యెలా వ్రాయగలిగాడూ. తిరిగి చూశాడు గనక.

ధనాన్ని తోసిరాజన్నారుగదా, డబ్బులేదు. వున్న యిబ్బందులుచాలక శిష్యులనుగూడా చేరదీశా రెందుకూ? భోజనం యిల్లా, శిక్షణా, అదంతా బాధా టైమ్ వేస్టు కాదూ?

యెలా అవుతుంది పిచ్చితల్లీ నా కీర్తనలకు, పబ్లిసిటీ ప్రాపగాండా కావద్దూ? మొదట్లో నేనే, వుపాదానానికి తిరిగేప్పుడు నేను అల్లిన వాటిని పాడుకుంటూ తిరిగే వాడిని, వినడానికి వాకిట్లోకొచ్చి నిలబడి విన్నారంటే, కీర్తన బాగున్నట్టే, ఆకర్షిస్తున్నదనీ తెలుస్తుంది, మా కాలంలో, విద్యనశించకుండా వుండాలని, బిడ్డలను చేరదీసి, అన్నంపెట్టి విద్యనేర్పేవారు, డబ్బుకోసంగాదు. కడుపునిండా తిండికోసమైనా విద్యయుందానకి చూపిస్తారని తిండి పెట్టేవారు. అదీ లాభించింది. ఒకరోజున యెవరికీ తిండి పెట్టలేక ఉపవాసముండగా, గురువుతన పరివారంతో వచ్చాడు తల్లీ! వింతగా అన్ని పదార్థాలు సమకూరినవి, అటువంటి క్లిష్ట సమయంలో అవన్నీ సమకూర్చింది. రాముడెనని బ్రెయిన్ వేవ్ వచ్చింది. భవనుతనాహృదయమున రమింపవు అనే కీర్తన మోహనరాగంతో ఆటవుగా, తన్మయత్వంతో అల్లగలిగినాను అన్నం యెట్లా పెట్టది అనే వెరపు

పోగొట్టి అన్నీ ఒనగూర్చింది నీవే అని. ఆ కీర్తన జనరంజక మైంది. అలాగే ఇవాళ యేమి అల్లాలని ఆలోచిస్తుండగా, సీతా రామలక్ష్మణ సమేత చిత్రం పటం గట్టించి సమయానికిచ్చారు విజన్ వచ్చి, నిజంగా వచ్చినట్టు అనిపించింది. ననుపాలింపా నడచి వచ్చితివో" అని అల్లానంటే ఆ రాముని చలవే. అదీ జను లనాకర్షించింది.'

"శిష్యులంతా శ్రద్ధగా నేర్వరే. మధ్యలో వదలి వెళ్ళి పోతారు.

పోనిచ్చే వాడినికాదు. కొంత స్వయంశక్తి వచ్చేవరకూ ప్రోత్సహిస్తూ దయగావుండి పట్టుకునే వాడిని, తరువాత వారికే యింకా నేర్వాలనిపించేది. మరొక లాభం కీర్తన స్వరపరచ టమనే పద్ధతి పెట్టాను, పాపుతీయాలి, ప్రతులు తీయాలి అదొక పెద్దపని. ఆ నకలు ప్రతులు శిష్యులు తీస్తుంటే నేను కొత్తవి స్వరపరచి వుంచే వాడిని.

అసలన్ని రాగాలెలా గుర్తుంటాయి?

గణిత శాస్త్రం, కథలూ, గాథలూ గుర్తుండవూ, అలాగ

"కొన్ని రాగాలలో చాలా రచనలు చేశారు. కొన్నిటిలో ఒకటో రెండో కొన్ని లయ మార్చి కఠినంగా అల్లారు కారణం?

'పండితులనూ, పామరులనూ గూడా రంజింప చేయాలనీ పామరులకోసం సులభపద్ధతిలో అల్లితే "వీడింకేమి వ్రాయగల డని పండితులు వెతుకుతారు. అందుకని లయమారుస్తు కొన్ని అల్లాను. అందరూ నేర్వాలనే అల్లాను.'

వ్యాకరణం యతి ప్రాసలూపాటించారు. నీవులను అనేది ఒప్పుకోరే. పోనీ యీవులను అందామనుకున్నా అది సరైన ప్రయోగం కాదు.

కవికి కొంత కవనం అల్లాక పేరు ప్రతిష్టా వచ్చాక స్వతంగ పదాలు వేసే హక్కు వస్తుంది. ప్రాచీన కవులంతాఅంతే క్షేత్రయ్య యేరా, వోరా అని వాడేవాడు. నారాయణ తీర్థులు ఝుణుకుణు కిటి కిటి అని కొత్తపదాలు సృష్టించి అందం తెప్పించాడు అల్లికకి'

మీ సమకాలీకులలో ఒకరు నాలాగే అన్నారుట. లావణ్య తిలక అంటారు తిలక లావణ్య అని ప్రయోగించావేం? అయినా తెలుగులో కవనం అల్లాలని ప్రయత్నించారుట. లాభం లేక పోయిందిట మీరు తెలుగులోకి మారారేం?

సంస్కృతంలో కంటే తెలుగులో విస్తృతంగా కీర్తనలు అల్లవచ్చునని నాకు తట్టింది. లోకోక్తులు వాడచ్చు, పురాణ గాథలు అల్లచ్చు. సంస్కృతంలోనూ అల్లాను. సుందరతర దేహం, రామం భజే హం, సంస్కృతంలో యెంతసేపూ నుతీ, స్తుతీ, అంతే. నా సమకాలీకునికి తెలియక గాదు అల ప్రశ్నించింది. తెలుగంటే తగినంత మెప్పులేక అన్నాడు. అప్పటికి ఔత్తరాహుల సంగీతం, వారి బాణీలువిని వచ్చాడు. అవి కొత్త గాతోచినవి. తెలుగు భాషకాదనీ, అనాగరకులభాష అనీ చిన్న చూపు. తానూ చాలకృతులురచించాడు. శ్రీ విద్యను జ్యోతి శ్శాస్త్రాన్ని సంగీతశాస్త్రంలోకి మార్చాడు. కొన్ని చాల అందముగా కుదిరాయి, నవగ్రహ కృతులు, నవావరణ రెండవ నవా

వరణ, పంచలింగకృతులు, అతగాడే అల్లాడు,ముక్తాలూ, యింపుగా, చమత్కారంగా అల్లాడు.

రాగంపేరు యిమిడిస్తే, ఆరాగంలో పాడుకుంటారనీ,అలా అక్కర్లేదని మీరూమీరూ వాదులాడుకున్నారంటారు ”

వాదులాడుకోలేదు. రాగాల పేర్లూ, రాగ లక్షణం యెంత మందికి తెలిసివుంటుంది? యెలా పాడుకుంటారూ? నేర్పినవాడు అన్నీ నేర్పడు గదా? ఇమిడ్చి అల్లటం అనవసరం స్వరపరచి నేర్పి, ప్రతులుంచితే మంచిది అన్నాను. కాని ఆయన రాగం పేరు యిమిడ్చే అల్లాడు. మరొకాయనా గూడాను. తెలుగులో అల్లటం అలవాటు లేదు. ఆయన బాణీవేరు. ప్రథమ కాలంలో మొదలెట్టి మధ్యమకాలంలోకి పోతాడు. కొన్ని పల్లవీ: చరణం ముక్తాయి పుంటాయి. యింపుగానే ఉంటాయి”

‘కొన్ని రాగాల్లో చాలాఅల్లారు. ముప్పై దాకా వున్నాయి కళ్యాణిరాగంలో. కొన్ని రాగాల్లో ఒకటీ, రెండూ అంతే. యెందుకని?

రాగ లక్షణం చదివి, పాడుకుంటూ, విద్వాంసులు పాడుతుంటే వినగా, ఆ రాగం విస్తృతంగా పాడచ్చు అని తెలుస్తున్నది. కీర్తనఅనేది, రాగాన్ని వదిలేసి స్వంతంగా యెటూపోదు కనక యెన్ని కీర్తనలు అల్లితే అన్ని కీర్తనలూ నేరిస్తే పాడుకుంటే అంత బాగా రాగాలాపన ఆలాపించటం వస్తుంది. శాస్త్రమూ తెలుస్తుంది.

మరొక వాగ్గేయ కారకులూ, భక్తితప్పితే యేమీలేదన్నారు మీరేమంటారు.

భక్తి అనేది యితరులు వచ్చి పనిపాడు చేయకుండా వుండేందుకు అవలంబించే మార్గం. వాగ్గేయకారకులంతా మను షులనూ, వారి శ్రేయస్సును మనసులో పెట్టుకునే అల్లినారు పురందరదాసు పిల్లలకి ముందు రాగజ్ఞానం, తాళజ్ఞానం అలవ డాలనే పిళ్లారి గీతాలు అన్ని రాగాలలోనూ ముప్పై అయిదు తాళాలలోనూ అల్లినాడు. తరవాత కీర్తనలూ, కృతులూ సుల భముగ వస్తాయి. ఆయనకు ముందువారు కీర్తనలతోనే మొద లు పెడితే నేర్చుకునేవారు చాలా శ్రమించాల్సి వచ్చేది. అంతే గాక పురందరదాసు అందరూ భగవంతుని తెలుసుకోవాలని, పురాణాలూ, భారతభాగవతాలూ, అందుబాటులోలేవని, సులభ శైలిలో దేవర్నామా రచించాడు. పాడుకుని ఆనందిస్తారు. పని చేసుకుంటూ గూడా పాడుకోవచ్చు. అలాగే సులభశైలిలోవున్న నా కీర్తనలను గణేశబువా అనే విద్వాంసుడు మహారాష్ట్రనుంచి వచ్చి ఉన్నాడు. కొన్ని నేర్చుకుని వెళ్లాడు. ఆ ఆనందంలో దాశరథీ నీ రుణము తీర్పనాతరమా అని తోడి రాగంలో అల్లాను

మీరు పోయాక అరవై యేళ్ళకీ మీ కీర్తనలు పైకి వస్తా యని జోస్యం చెప్పారుట యెట్లా చెప్పగలిగేరు?

అరవయ్యేళ్లు గడచిపోయాక పాతవన్నీ మరీ పాత వపు తాయి. మనుషులెప్పుడూ నిత్య నూతనంగ ఉండకోరతారు. కొత్తవాటిని గానం చేయుటం జరుగుతుంది. నాట్యకళా యుంతే మరీ కఠినంగ వుండీ, రాజాధరణ తగ్గిపోయినా, చెప్పే గురు షులూ తగ్గిపోయారు. కొత్తదనం కోసం చూస్తారు. బౌద్ధం రాజాదరణ పొందింది. శస్త్రచికిత్స సంస్కృత బాష సన్నగిల్లి, పాలీ బాషా మూలికా వైద్యం పైకి వచ్చాయి. వ్రజ ఆదరిం

చింది. అన్నీ మారతూ వస్తూ పోతూ వుంటాయి. నిత్యమైనది దైవమొక్కటే.

నమస్కారం. నన్ను ఆదరించి చాలా టైమిచ్చారు.

అయిపోయిందీ? ఇంటర్వ్యూ. ఇంకొంచెం టైమున్నట్టున్నదే నవ్వారు వాగ్గేయకారకులు ఇంకేమీ అడగపూ?

ధన్యోస్మి. నారద మహాముని మీదా అల్లారు. ఒకసారి యెవరో పుస్తకమిచ్చి వెళ్తే, నారదమహర్షి అనుకున్నారుట. అలా యెలా అనిపించిందీ?

అందరిలోనూ దైవాన్ని గుర్తించడం ముఖ్యం. నేను యింకా బాగా శాస్త్రం చదవాలని ఆరాటపడుతుంటే, సంగీతశాస్త్ర గ్రంథాలు అందలేదు. యెవరివ్వాలేవు. అలాతపిస్తున్నప్పుడొకాయన స్వరార్ణవం అనే గ్రంధం యిచ్చి, ఇది చదివితే నీక్కావలసినవన్నీ తెలుస్తాయి. అని యిచ్చి వెళ్లాడు. యెవరో తెలియదు. ఆ గ్రంథంకోసం మళ్ళీ ఆయన రాలేదు. అది శ్రద్ధగా చదివాకనే మంచి కీర్తనలు అల్లగలిగాను. నారద మహామునే నా ఆరాటం తీర్చటానికి యిచ్చి వెళ్లాడు. అని సరిపెట్టుకున్నా.

నమస్కారం వ్యవధానం ముగిసింది.

శుభం.

((((•))))